ప్రజలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్త

ఆర్కేపురం, జనవరి 8: తనమీద నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్‌కు మంజూరైన 51 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం సరూర్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్త, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను రూ.2 వేలకు పెంచారన్నారు. అదే విధంగా ఆడబిడ్డల ఆత్మగౌవరం పెంచేలా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీరు అందించారని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ ఉండటంతో చెక్కులు అందించడం ఆలస్యమైందని వెంటనే బ్యాంకుల్లో జమ చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ప్రారంభించిన ప్పటి నుంచి నియోజకవర్గంలో 16వేల మందికి లబ్ధిచేకూరిందన్నారు. సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్‌కు చెందిన 1800 మందికి అందించామన్నారు. ఇకముందు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందుకుంటారని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మూడో సారి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానన్నారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి తీసుకొచ్చిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లకు 1000 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించామని, ఇంకా కొన్ని కేటాయించాల్సి ఉందని, కానీ కొంత మంది కోర్టులో కేసు వేయడంతో అవి ఆగిపోయాయని, త్వరలోనే కేసును వేకెట్ చేయించి మిగతావారికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నాయకులు కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సాజీద్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఉప కమిషనర్ దశరథ

ప్రజావాణి ప్రారంభం

ఎల్బీనగర్, జనవరి 8: ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైంది. ప్రజావాణిలో భాగంగా మూడు సర్కిళ్ల పరిధిలో మొత్తం 9 ఫిర్యాదులు అందాయి. సరూర్‌నగర్ సర్కిల్‌లో 5, ఎల్బీనగర్‌లో 2, హయత్‌నగర్‌లో 2 ఫిర్యాదుల చొప్పున ప్రజావాణిలో వచ్చాయని అధికారులు తెలిపారు. మూడు సర్కిళ్లలో ఉప కమిషనర్లు కార్యాలయాల్లో ఉండి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందుబాటులో ఉన్నారు. అందులో భాగంగా ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలో వనస్థలిపురం సీనియర్ సిటిజన్స్ భవనంలో జిమ్ పరికరాల నిర్వహణ, డే కేర్ సెంటర్ నిర్వహణపై ఫిర్యాదులు చేయగా, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఆర్కేపురం డివిజన్‌లో రోడ్డు ఆక్రమణలపై , సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద చెత్త డంపింగ్ తొలగించాలని , డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఎల్బీనగర్ ఉప కమిషనర్ దశరథ, సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణకుమారి అధికారులతో కలిసి ప్రజావాణిలో పాల్గొని ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.

వీరన్నగుట్టకాలనీలో అక్షింతలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

అయోధ్య అక్షింతలు పంపిణీ

మన్సూరాబాద్, జనవరి 8: అయోధ్య రామ మందిర నిర్మాణంలో భాగంగా చేపడుతున్న అక్షింతల పంపిణీ కార్యక్రమంతో కాలనీల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వీరన్నగుట్ట కాలనీలో సోమవారం అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అందజేస్తున్న అక్షింతల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముల వారి మందిర నిర్మాణం వలన హిందువుల ఆకాంక్ష నెరవేరిందన్నారు. అయోధ్యలో ఈనెల 22న చేపడుతున్న బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రతి కాలనీల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి యాదగిరియాదవ్, పాతూరి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ అరుణ

మన్సూరాబాద్, జనవరి 8: కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి అరుణోదయనగర్ కాలనీ రోడ్డు నంబర్ 2లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యూజీడీ పైపులైన్ పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో అస్తవ్యస్తంగా ఉన్న డైనేజీ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తవగానే అంతర్గత రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

హయత్‌నగర్, జనవరి 8 : డివిజన్‌లోని ఆయా కాలనీల్లో సమస్యాత్మక ప్రాంతాల్లోని భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. సోమవారం డివిజన్‌లోని కమలానగర్‌లో కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, వాటర్ వర్క్స్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికపుడు డ్రైనేజీ మ్యాన్ హోల్స్‌ను శుభ్రం చేయాలని సూచించారు. ఆయన వెంట కాలనీవాసులు, వాటర్ వర్క్స్ అధికారులు ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, పాలకవర్గం సభ్యులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కందుకూరు, జనవరి 8 : రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవర శెట్టి చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను సోమవారం సంఘం కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలతో పాటు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు సురుసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ, అంజమ్మ, తీగల జగదీశ్వర్‌రెడ్డి, సత్తినేని వెంకట్‌రాంరెడ్డి, సదా పాండురంగారెడ్డి, సీఈవో నిమ్మ యాదగిరిరెడ్డి, రాములు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహేశ్వరం, జనవరి 8: పీఆర్‌టీయూ టీఎస్ 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్ పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు కావేటి వీరమల్లేశ్, మునావత్ జానకీరామ్, గెజిటెడ్ ఉపాధ్యాయులు యాదయ్య పీఆర్‌టీయూ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

కందుకూరు. జనవరి 8 : మండల పరిధిలోని మాన్యగూడ గ్రామానికి చెందిన ఎగిరి శెట్టి రాజు, సుదర్శన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యారు. వారిని ఆదుకోవాలని శాలి వాహన వెల్ఫేర్‌ను ఆశ్రయించడంతో చైర్మన్ నిడిగొండ నరేశ్ కుమార్, వైస్ చైర్మన్ దాసారం రాజు స్పందించి వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ. 21 వేల చెక్కును సోమవారం బాధితులకు అందజేశారు. కుమ్మరి సంఘం అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి వేలాద్రి, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి ఆలూరి జంగయ్య, ఎగిరి శెట్టి పద్మమ్మ, అంజన్న, కుమ్మరి సాంబయ్య తదితరులు ఉన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సేవాలాల్ నాయకులు

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

కందుకూరు,జనవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ నాయకులు కోరారు. సేవాలాల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, ఉపాధ్యక్షుడు భీమ్‌లాల్ పవార్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి అని ఆ రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన చట్టాల అమలుకుఏ ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తండాల అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి నేనావత్ దశరథ నాయక్, ధర్మ జాగరణ సేనా జిల్లా అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్, సభ్యులు లక్ష్మణ్ నాయక్.బలరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు

మహేశ్వరం, జనవరి 8: ప్రజా పాలనలో అధికారులు స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండలంలో గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అధికారులు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 15,332 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఈ ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని వెల్లడించారు. దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు, బిల్‌కలెక్టర్ల సహకారంతో ఆన్‌లైన్ చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

- మేయర్ గద్వాల విజయలక్ష్మి
- ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి, జడ్పీ పంకజ

ఎల్బీనగర్, జనవరి 8: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా అన్ని జోన్లలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొవిడ్ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం ఆగిపోయిందని, దీనిని తిరిగి పునరుద్ధరిస్తున్నామన్నారు. అన్ని జోన్‌ల పరిధిలో సోమవారం ప్రారంభించామని, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 22న ప్రారంభిస్తామన్నారు. ఎల్బీనగర్ జోన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, జోన్‌లో 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. ఓయో, హాస్టల్స్‌లో అనుమతులు, సౌకర్యాలపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రకాశ్‌రెడ్డితో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా కుక్కల సమస్యలు ఉన్నాయని అధికారులతో సమావేశం ఏరాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై 9 ఫిర్యాదులు వచ్చాయని, జోనల్ కమిషనర్లు, ఉప కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి అక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్డు అక్రమణలతో పాటుగా, నివాసాల అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, టౌన్‌ప్లానింగ్ విభాగం సీపీ ప్రసాద్ రావు, ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ అశోక్‌రెడ్డి లతో పాటుగా వివిధ విభాగాల అధికారులు , కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వరదనీటి కాలువను పరిశీలిస్తున్న డీఈ రమేశ్‌బాబు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని

కాలువను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

మన్సూరాబాద్, జనవరి 8: నాగోల్ డివిజన్ పరిధి సౌత్‌ఎండ్ పార్కు కాలనీలో వరదనీటి కాలువపై ఇంటి నిర్మాణం చేపట్టేందుకు పిల్లర్లు వేశారని కొందరు స్థానికులు జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుకు స్పందించి హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్రబాబు ఆదేశాల మేరకు సోమవారం సౌత్ ఎండ్ పార్కు కాలనీ సర్వేనెం. 8, 9లో వరదనీటి కాలువలో పిల్లర్లు వేసిన ప్రాంతాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని మాట్లాడుతూ వరదనీటి కాలువలో పిల్లర్లు వేసి జరుపుతున్న ఇంటి నిర్మాణం కొలతలను తీసుకున్నట్లు తెలిపారు. సదరు ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తామన్నారు. నిర్మాణదారుడు వరదనీటి కాలువను ఆక్రమించినట్లయితే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఈ రమేశ్‌బాబు, టీపీఎస్ మన్సూర్, చైన్‌మెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కట్నం కోసం వేధించి.. మృతికి కారణమైన భర్త, అత్తకు మూడేండ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు,జనవరి8: అదనపు కట్నం కోసం భార్యను వేధించి ఆత్మహత్యకు కారణమైన భర్త మల్లేశ్ కుమార్, అత్త మణెమ్మకు మూడేండ్ల జైలుశిక్ష, రెండు వందల రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర తీర్పు నిచ్చారు. అదనపు పీపీ కస్తూరి బాయి కథనం ప్రకారం..షాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన సరితకు బుద్వేల్ చెందిన మల్లేశ్‌తో వివాహం జరిగింది. అయితే మల్లేశ్ కొద్ది కాలం తరువాత అదనపు కట్నం తీసుకురావాలని భార్య సరితను వేధించేవాడు. దీనికి తోడు స్థానికుల దగ్గర అప్పులు చేశారు. దీంతో సరితను ఇంట్లోనుంచి గెంటేసి మల్లేశ్ ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. కాగా అత్తవారింటి నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో 2016 జూలై 25న సరిత ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు కారణమైన అత్తింటి వారిపై చర్యలు తీసుకోవాలని సరిత సోదరుడు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించి తదుపరి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులైన భర్త, అత్తకు మూడేండ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

భార్య మృతికి కారణమైన భర్తకు ఏడేండ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు,జనవరి8: నవ వధువు ఆత్మహత్యకు కారణమైన భర్త చల్లా రాజేందర్ రెడ్డికి ఏడేండ్ల జైలుశిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా పదో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జయలక్ష్మి తీర్పునిచ్చారు. అదనపు పీపీ కంచర్ల జ్యోతిరెడ్డి కథనం ప్రకారం.. పఠాన్‌చెరుకు చెందిన చల్లా రజినీకి షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన రాజేందర్‌రెడ్డితో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నం కింద 12 తులాల బంగారం, రెండు ఎకరాల భూమిని రజినీ కుటుంబసభ్యులు ఒప్పుకున్నారు. వివాహం అనంతరం నెల పాటు సజావుగా కాపురం సాగింది. అనంతరం భర్త రాజేందర్ కట్నం కింద ఒప్పుకున్న రెండెకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని వేధించడం ప్రారంభించాడు. 2014 ఫిబ్రవరి 24 న నిందితుడు రాజేందర్ తన భార్యపై చేయిచేసుకోగా తీవ్ర మనోవేదనకు గురైన రజినీ కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. జరిగిన ఘటనపై కేసునమోదు చేసుకున్న షాబాద్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించి, దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడు రాజేందర్‌రెడ్డికి ఏడేండ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

వృద్ధురాలి మెడలోని ఆభరణాలు అపహరణ

మన్సూరాబాద్, జనవరి 8: స్కూటీపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఓ వృద్ధురాలి మెడలోని సుమారు ఆరు తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, జైపురికాలనీలో జమండ్ల పద్మ అనే వృద్ధురాలు తమ కుమారులతో కలిసి ఉంటుంది. జైపురికాలనీ సమీపంలోని శ్రీనివాసకాలనీలో పద్మ కుమారుడు నూతన ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరు కోడళ్లతో కలిసి ఇంటిని చూసేందుకు ఆటోలో వెళ్లింది. కోడళ్లు ఇద్దరు కొత్త ఇంటిని చూడటానికి నూతన భవనంలోకి వెళ్లగా.. పద్మ ఆటోలో కూర్చుని ఉంది. వెనుక వైపు నుంచి స్కూటీలో వచ్చిని ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆటోలో కూర్చుని ఉన్న పద్మ మెడలోని 3.6 తులాల బంగారు చైన్, 2.5 తులాల నాను అపహరించుకుపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు

కందుకూరు. జనవరి 8 : ప్రజాపాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి,జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్‌రాములు, తహసీల్దార్ గోపాల్‌తో కలిసి సోమవారం దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆపరేటర్లు ప్రతి దరఖాస్తును పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. మండల పరిధిలోని 35గ్రామ పంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను పగడ్బందీగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల నమోదును పరిశీలిస్తున్న జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

బడంగ్‌పేట, జనవరి8: యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ఉన్న కేఎన్ఆర్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ నాయకుడు టేకుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జై కిసాన్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయన్నారు. డివిజన్ స్థాయి నుంచి క్రీడా రంగాన్ని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. మంచి శిక్షణ తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహించినప్పుడే క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. సాధన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్ రోహిణి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి లిక్కి కృష్ణారెడ్డి, కోఆప్షన్ జగన్‌మోహన్ రెడ్డి, , బీఆర్ఎస్ నాయకులు సుందర్శన్ రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, క్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గణేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

PUBLIC NOTICE

The general public here by informed that my client **Sri. GAJAVELLY CHANDRAIAH, S/o. MALLAIAH,** aged about 75 years, Occupation: Business, Presently Residing at: H.No. 3-11-76, Plot No. 24, Road No. 4, RTC Colony, L.B. Nagar, Ranga Reddy District, Telangana State-500074, Aadhaar No. **8334 4110 1193,** Mobile No. 9849224890, that my client already purchased the Open Land bearing **Plot No. 35 SOUTHERN PART,** admeasuring **100 sq. Yards** or 83.61 sq. Mts., **In Survey No's. 132 and 133, Under Ward No.5, Block No. 2,** Situated at "NEAR GAYATHRI NAGAR" of **SAHEBNAGAR KALAN VILLAGE,** Hayathnagar Revenue Mandal, Under GHMC, Hayathnagar Circle, Ranga Reddy District, Bounded by North: Plot No. 35 Middle Part, South: 25' Wide Road, East: Park, West: 25' Wide Road, through Registered Vide AGREEMENT OF SALE CUM GENERAL POWER OF ATORNEY Original Document No. **3544/2008,** Book-I, dated: 08-08-2008, Regd. at S.R.O. Vanasthalipuram, Ranga Reddy District, of valuable sale consideration amount, and the AGREEMENT OF SALE CUM GENERAL POWER OF ATORNEY Original Document No. **3544/2008,** was misplaced On 25th November 2023, by my Client he went to SRO Vanasthalipuram, Ranga Reddy District, Telangana State, for Registration purpose in between at approximately 11:00 am to 12:00 pm, he was travelling by Auto, from L.B. Nagar to Vanasthalipuram SRO Office, he recognized left his bag in the Auto, there was the above referred property of the AGREEMENT OF SALE CUM GENERAL POWER OF ATORNEY, Original Document No. **3544/2008,** was misplaced by my client. if anybody is having objection with regard the above said schedule property then they shall contact the undersigned with relevant documents within in (7) seven days of this Publication, otherwise the parties will proceed for the registration of the property. Thereafter no objection will be entertained.

Sd/- P. Janardhan, Advocate
Off: H.No. 5-4-1689/1/N, Shop No's. 9 & 10, S.R.O. Building, Vanasthalipuram, Ranga Reddy District (T.S).
Mobile No: 9391023823